

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# మంత్రి దామోదర్ రాజనర్సింహాను కలిసిన నీలం మధు ముదిరాజ్



మంత్రి దామోదర్ రాజనర్సింహాను కలిసిన నీలం మధు ముదిరాజ్

**పటాన్‌చెరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
మంత్రి దామోదర రాజనర్సింహాని మర్యాదపూర్వకంగా నీలం మధు ముదిరాజ్ కలిశారు. ఈ నెల 15న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా మంత్రి దామోదర ఆశీస్సులు తీసుకున్నారు. పుష్ప గుచ్ఛం అందింఇ మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు చేరిక పట్ల మంత్రి దామోదర రాజనర్సింహా సానుకూలత వ్యక్తం చేస్తూ పార్టీలోకి రాకను స్వాగతించారు. యువ నాయకుడు నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం పార్టీకి శుభ పరిణామన్నారు. నీలం మధు రాకతో పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలో పార్టీకి మేలు చేకూరుతుందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పని చేయాలని సూచించారు. మంత్రి సూచనలను విన్న నీలం మధు మంత్రి దామోదర ఆదేశాలకనుగుణంగా పార్టీ అభివృద్ధికి కంకణబద్ధుడినై పని చేస్తానని హామి ఇచ్చారు. ఆయన ఇచ్చిన సలహాలు, సూచనలతో అందరిని కలుపుకుపోయి మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడంలో తన వంతు పాత్రను సక్రమంగా నిర్వహిస్తామని తెలిపారు. మంత్రి సహకారంతో ప్రజల పాలనలో భాగస్వామినై ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు సేవ చేస్తానని, పటాన్‌చెరు నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతానని స్పష్టం చేశారు.

## చేర్యాల మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ బదిలీ

**చేర్యాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమీషనర్లను బదిలీ చేసింది. అందులో భాగంగానే చేర్యాల మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న జి. రాజేంద్ర కుమార్‌ను నిజామాబాద్ కార్పొరేషన్లో డిప్యూటి కమీషనర్‌గా బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో పని చేసిన టి. రమేష్‌ను చేర్యాల మున్సిపాలిటీకి బదిలీ చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.

# మట్టి మాఫియా పై అట్రాసిటి కేసు పెట్టాలి

**-సిఐటియు కార్యదర్శి బాల్‌నర్సయ్య**

**కొండపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యవహారం పై వార్త ప్రచురించినందుకు కక్షగట్టి విలేకరి పై దాడి చేసని వారిని కఠినంగా శిక్షించాలని సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన వెలికట్ట క్రాస్ రోడ్డులో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అక్రమ మట్టి దందా ఉమ్మడ మండలంలో విచ్చలవిడిగా కొనసాగుతుందని దానిని అధికారులు చర్యలు తీసుకొని అరికట్టాలని కోరారు. అక్రమ మట్టి దందాను వెలుగులోకి తెచ్చిన విలేకరి పై విచక్షణ రహితంగా దాడి చేయడం సహించరాని హెయమైన చర్య అన్నారు. కులం పేరుతో దూషించిన మట్టి మాపియా ఎస్సీ, ఎస్టీ అట్రాసీటి యాక్ట్ కి ంద అరెస్ట్ చేయాలని కోరారు. విలేకరుల అంతు చూస్తామని హెచ్చరించిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అలవర్చుకోవాలి

**-కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**
ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులను అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం అగ్రిటెక్ సౌత్ 2024 పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 18 ఫిబ్రవరి 2024 వరకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం నందు భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) వ్యవసాయ రంగంలో జరుగుతున్న సాంకేతిక అభివృద్ధిని రైతులకు పరిచయం చేయడానికి అగ్రిటెక్ సౌత్-2024 ఎగ్జిబిషన్, సదస్సు నిర్వహిస్తుందన్నారు. అగ్రిటెక్ సౌత్ 2024లో వ్యవసాయ ఉత్పత్తులు వాటి పెంపకం, పునరుత్పత్తి వ్యవసాయం, పశు సంరక్షణ, చేపల పెంపకం, కోళ్ల పెంపకం, ఆయిల్ ఫామ్ సాగు, వ్యవసాయ యాంత్రీకరణ, పోషక భద్రత, ఉద్యాన పంటలు, సమీకృత వ్యవసాయ పద్ధతులు, రైతు ఉత్పావన సంస్థలు, అగ్రి స్టార్టప్‌ల గురించి చర్చలు జరుగుతాయన్నారు. ఆయా సంస్థల సాంకేతిక అభివృద్ధి ప్రదర్శన ఎగ్జిబిషన్‌లో జరుగుతాయన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఎగ్జిబిషన్ నందు వెయ్యి మంది వ్యవసాయ సంబంధిత ప్రతినిధులతో చర్చ కార్యక్రమం 150 స్టాల్స్ వివిధ వ్యవసాయ ఉపకరణాలపై, రైతులకు అనుభవ కేంద్రంతో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి రైతు సందర్శకులు పాల్గొంటారు. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయ పరికరాలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతిక అంశాలపై రెండు రోజుల పాటు కాన్ఫరెన్స్‌లు నిర్వహించబడునని. ఈ కార్యక్రమంలో ఆసక్తి గల రైతులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కలెక్టర్ రాజర్షిషా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, వ్యవసాయ సహాక సంచాలకులు వినయ్ కుమార్, రాజ్ నారాయణలు పాల్గొన్నారు.



అగ్రిటెక్ సౌత్ 2024 పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

# కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ దొందు దొందే..

**-సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

**వెల్దుర్తి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**
కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ దొందు దొందే అని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కాళేశ్వరంలోని మేడిగడ్డ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ ప్రజలను మభ్య పెడుతున్నారని సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మాసాయిపేటలో భారతీయ జనతా పార్టీ మెదక్ లోక్‌సభ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కాళేశ్వరంలోని మేడిగడ్డ ప్రాజెక్టు గురించే మాట్లాడుతున్నారని, బీఆర్ఎస్ కాంగ్రెస్‌పైన, కాంగ్రెస్ బీఆర్ఎస్‌పైన దుమ్మెత్తిపోసుకోవడానికి సమయం సరిపోతుందన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్, మెదక్ పార్లమెంట్ స్థానాల్లో తప్పకుండా బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, బీజేపీ నాయకులు మురళీ యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సంతోష్, పాండు, మాసాయిపేట మండల అధ్యక్షులు వేణుగోపాల్, బీజేపీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీష్, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

# కొండపోచమ్మ అమ్మవారి ఆదాయం రూ.12.23 లక్షలు

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపాన వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి హుండీ లెక్కింపును బుధవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శివరాజ్‌పాటిల్ మాట్లాడుతూ కొండపోచమ్మ అమ్మవారికి భక్తులు 59 రోజులుగా సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.12 లక్షల 23వేల 29 రూపాయల ఆదాయం వచ్చిందని, అట్టి ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి వినియోగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఎక్కువ సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని, అదేవిధంగా ప్రస్తుతం జాతర ప్రారంభమైన సందర్భంగా జాతరకు విచ్చేస్తున్న భక్తులకు ఆలయం వద్ద ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, పూజారులు లక్ష్మణ్, గోవర్ధన్, కనకయ్య, కొండయ్య, తిరుపతి, ఆలయ సిబ్బంది హరిబాబు, చందు, సుధాకర్, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కొండపోచమ్మ ఆలయం వద్ద హుండీ లెక్కిస్తున్న దృశ్యం

## వంట గదిలోనే వ్యాధుల నివారణ మందులు

**-అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

**కొండపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార**
మన వంట గదిలోనే వ్యాధి నిరోధక మందులున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. బుధవారం దుద్దెడలో అంగన్‌వాడి కే ంద్రాల ఆధ్వర్యంలో ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల 10 నిమిషాల కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంట గదిలో ఎన్నో రకాల వ్యాధులను నయం చేసే పోషకాహారం పదార్థలున్నాయని తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాల్లో అందిస్తున్న బాలమృత ంలో ఎన్నో పోషక విలువలున్నాయన్నారు. ఎయూడబ్ల్యు, ఎంయూడబ్ల్యు, చిన్నారులకు, గర్భిణిలకు పోషకాహారం గురించి అవగహన కల్పించారు. ప్రతి రోగాలకు మందు ఎక్కడో లేదని హైదరాబాద్‌లో, అమెరికాలోని మందుల షాపుల్లో వెతకకుండా మన వంట గదిలో ఉంటే అహార పదార్థలను సక్రమ పద్దతిలో తీసుకుంటే మేతో జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిపిఓ దేవకి దేవి, ఎంపిడిఓ, ఎంపిఓ వీరాజు, డిడబ్ల్యుఓ, కార్యదర్శి చక్రపాణి, గ్రామస్తులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులన్ని తమ లక్ష్యాలను సాధించాలి

**-కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి :** ఫిబ్రవరి నెల పూర్తి కల్లా బ్యాంకులు అన్ని తమ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారును ఆదేశించారు. బుధవారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ బ్యాంక్ 2023 సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు త్రైమాసికానికి సంబందించిన డిసిసి డిఎల్‌ఆర్‌సి సమావేశాన్ని కలెక్టరెట్‌లో నిర్వహించారు. ప్రతీ బ్యాంకులో 73శాతం వ్యాపారాన్ని సాధించిన బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. వార్షిక ప్లాన్‌లో భాగంగా క్రాప్‌లోన్ అత్యల్ప పని తీరుపై బ్యాంకులను సమీక్షించారు. వ్యవసాయ శాఖలో గ్రౌండ్ లెవల్ సిబ్బంది సహాయంతో ఫిబ్రవరి 2024 నాటికి అన్ని బ్యాంకుల లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు. పశుసంవరర్థక, మత్స్య పారిశ్రమ కింద కిసాన్ క్రెడిట్‌కార్డులు బ్యాంకుల ద్వార మంజూరు చేయబడుతామని వారం వారి పురోగతిని బ్యాకర్లు జిల్లాలకు సమర్పించాలన్నారు. నాబార్డులో అగ్రికల్చర్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ ఫండ్ పథకం ఉందని, అర్హులైన లబ్దిదారులందరికి 6శాతం వడ్డీరేటుతో సెక్యూరిటీ లేకుండా 2కోట్ల రుణం లభిస్తుందన్నారు. తిగుల్ శాఖ ప్రారంభోత్సవానికి ఐసిఐసిఐ బ్యాక్ అంగీకరించిందని, సమావేశంలో కెనరా బ్యాంక్ విద్యా విభాగాలకు 3శాతం కంప్యూటర్లు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో డిఆర్‌డివో జయదేవ్‌ఆర్య, జిల్లా వ్యవసాయ అధికారి, బిసి సంక్షేమ అధికారి, ఎస్సి కార్పోరేషన్ అధికారి, ఫిషరీస్ అధికారితో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్య





విద్యుత్ సబ్ స్టేషన్ దృశ్యం రక్తపు మడుగులో మృతుడు నరేష్

**కొల్చారం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**
విద్యుత్ సబ్ స్టేషన్ ఆపరేటర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన మంగళవారం రాత్రి కొల్చారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి విద్యుత్ సబ్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండల పరిధిలోని ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన ఇల్లరికం అల్లుడు నరేష్ (36) పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్‌లో గత కొన్ని సంవత్సరాలుగా ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో ఉన్న నరేష్‌ను అతి కిరాతకంగా హత్య చేశారు. మృతుని భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, మెదక్ రూరల్ సీఐ కేశవులు, స్థానిక ఎస్ఐ మహమ్మద్ గౌస్‌లు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలానికి డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలతో చేరుకొని ఆధారాలు సేకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఫణీంద్ర మాట్లాడుతూ హత్య మిస్టరీని అతి తొందరలో చేధిస్తామని అన్నారు. మృతుడికి భార్య విజయలక్ష్మితో పాటు ఇద్దరు కూతుర్లు రిషిక, అమూల్యలు ఉన్నారు.

## నిషేధిత పేలుడు పదార్థాల పట్టివేత

**కోహెడ, ఫిబ్రవరి14, ప్రభాతవార్త :** కోహెడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న వెంచర్‌లో పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వ ఉంచారని విశ్వసనీయ సమాచారం మేరకు హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్, కోహెడ ఎస్ఐ సదువుల తిరుపతిలు బుధవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంచర్‌లో ఉన్న ట్రాక్టర్‌లో నిల్వ ఉన్న 97 జిలెటిక్ స్టిక్స్, 100 డిటోనేటర్స్ స్వాదీనం చేసుకున్నారు. నిషేదిత పేలుడు పదార్థాలు నిల్వ చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి ధర్యప్తు చేస్తున్నట్లు సిఐ కిరణ్ తెలిపారు. ఈ పదార్థాలు నిల్వ ఉంచింది కరీంనగర్‌కు చెందిన ఒర్సు సమ్మయ్య అని అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సూచించారు.

**పేలుడు పదార్థాలపై నిఘా....**
సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ సర్కిల్‌లో అక్రమ కార్యకలాపాలతో పాటు పేలుడు పదార్థాలపై నిఘా పెంచామని సిఐ కిరణ్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా ఇలాంటి పేలుడు పదార్థాలు నిల్వ ఉంచినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేసేవారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పేలుడు పదార్థాలను పట్టుకున్న పోలీసులు

# శ్రీ విద్యాధరి క్షేత్రంలో శ్రీ పంచమి వైభోగం

**-ప్రత్యేక పూజలు చేసిన పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకరభారతి స్వామి**
**-ఘనంగా చండీ హోమం, లక్ష పుష్పార్చన**
**-క్షేత్రానికి వేలాదిగా తరలివచ్చిన భక్తజనం**
**-భక్తులతో కిక్కిరిసిపోయిన ఆలయ సముదాయం**



అమ్మవారి దర్శనం కోసం బారులుతీరిన భక్తులు



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న దృశ్యం

**వర్గల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంలో శ్రీ పంచమి వైభోగం ఆధ్యాత్మికతను స్ఫురింపజేసింది. వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య బుధవారం తెల్లవారుజామున ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి వసంత పంచమి మహోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాసరస్వతి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, చెప్పన్‌బోగ్ నివేదన, శ్రీ శారద వైదిక స్మార్త వేద పాఠశాల విద్యార్థులచే అష్టోత్తర శత దుర్గా సూక్త, శ్రీ సూక్త, సరస్వతీ సూక్త మరియు సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని జగద్గురువులు పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యాశంకరభారతి స్వామి, గురు మదనానంద పీఠాధిపతి మాధవానంద సరస్వతి, శ్రీ క్షేత్రం పీఠాధిపతి మధుసూదనానంద స్వామీజీలు క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. కాగా భక్తుల భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల మధ్య అమ్మవారి పల్లకిసేవ, శ్రీ విద్యాజ్యోతి దివ్యదర్శనం, ప్రదోషకాల శ్రీ చక్ర పూజ తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా క్షేత్రానికి తెల్లవారుజాము నుండే భక్తులు విశేష సంఖ్యలో తరలిరావడం కనిపించగా, శంభుగిరి కొండలు, ఆలయ సముదాయం, క్షేత్ర పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. కాగా భక్తులు తమ చిన్నారులకు పెద్దఎత్తున అక్షర శ్రీకారం చేయించగా, సుమారు లక్ష మంది భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు ఏర్పాట్లు చేయడం జరిగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు.

# నిజాంపేట మండలంలో రోడ్డు ప్రమాదం

**-పెండ్లి బస్సును ఢీకొన్న లారీ**
**-అత్యవసర వైద్యం కోసం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించండి**
**-ఫోన్‌లో పరామర్శించిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**నిజాంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గేటు సమీపంలో బుధవారం ఉదయం సిద్దిపేట నుండి మెదక్‌కు వస్తున్న పెండ్లి బృందం బస్‌ను మెదక్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న లారీ అతివేగంతో ఢీ కొట్టడంతో బస్‌లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి తీవ్ర గాయాలు కాగా నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు క్షతగాత్రులను ఫోన్లో పరామర్శించి, వెంటనే సిద్దిపేటలో ఉన్న ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి క్షతగాత్రులకు వైద్య సదుపాయం అందజేయాలని సూచించారు. అవసరమైతే హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వాళ్లకు అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఫోన్‌లో మాట్లాడి హామీ ఇచ్చారు.



ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను బయటకు తీస్తున్న దృశ్యం

## ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన

**చేర్యాల,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు సందర్భంగా చేర్యాల పట్టణంలో బుధవారం సిఐ లక్కేపురం శ్రీను, ఎస్సై ఓడాటి దామోదర్‌లు వాహనదారులకు అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని తెలిపారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై నవీన్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ నరేందర్ పాల్గొన్నారు.

### సిసి కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు

సీసీ కెమెరాల వల్ల నేరాలను నియంత్రించవచ్చని షాపుల్లోనే కాకుండా ఇండ్లలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సిఐ లక్కేపురం శ్రీను తెలిపారు. బుధవారం చేర్యాల సిఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తాళం వేసిన ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ తెలిపారు. పండగల, జాతర్లకు గాని ఎక్కడికైనా వెళ్ళినప్పుడు ఆ పరిధి లోని పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.డబ్బు,నగలు ఇండ్లలో పెట్టుకోకుండా బ్యాంకుల్లో భద్రపర్చుకోవాలన్నారు. సీసీ కెమెరాలు ఉన్న చోట నేరం చేయడానికి భయపడతారన్నారు.సమావేశంలో ఎస్సై దామోదర్ ఉన్నారు.

## మర్కూక్ నూతన ఎస్ఐగా మధుకర్‌రెడ్డి



సిపి అనురాధకు పూల మొక్క అందజేస్తున్న ఎస్ఐ మధుకర్‌రెడ్డి

**మర్కూక్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

మర్కూక్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా సిహెచ్.మధుకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టగా సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి బి.అనురాధ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. రానున్న ఎంపి ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని తెలిపారు.

## 16వేల నాణాలతో సరస్వతి మాత చిత్రాన్ని చిత్రించిన రామరాజు

**గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**



నానాలతో సరస్వతీ మాత చిత్రాన్ని చిత్రిస్తున్న రామరాజు

శ్రీ సరస్వతీదేవి జన్మించిన రోజు వసంత పంచమిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజు 16వేల నానాలతో సరస్వతీ మాత భారీ చిత్రాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు శ్రమించి 16వేల నానాలతో 10 అడుగుల భారీ చిత్రాన్ని చిత్రించినట్లు తెలిపారు. నాశనం లేనటువంటిదాన్ని అక్షరం అంటాము, అటువంటి అక్షరానికి ఆదిదేవతగా, చదువుల తల్లిగా సరస్వతి దేవతను పూజిస్తామన్నారు. మాఘమాస శుక్ల పంచమి వసంత పంచమి ప్రసిద్ధమైన పర్వదినం అని, దీనికి శ్రీపంచమి అని మరో పేరు ఉందన్నారు. సరస్వతీ దేవి విద్యకు, బుద్ధికి, జ్ఞానానికి, వాక్కుకు అధిష్ఠాన దేవత అన్నారు. పిల్లలకు అక్షరాభ్యాసం చేయడానికి ఈ తిథి చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు.

## బిఎంఎస్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : శ్రీనివాస్



మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బిఎంఎస్ నేతలు

**గజ్వేల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని బిఎంఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు సల్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈనెల 17, 18 తేదీల్లో గోదావరిఖనిలో జరిగే బిఎంఎస్ 4వ త్రైవార్షిక రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను బుధవారం ప్రజ్ఞాపూర్‌లోని రాణే బ్రేక్ లైనింగ్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద బిఎంఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో బిఎంఎస్ నిలిచిందని తెలిపారు. గోదావరిఖనిలో జరిగే మహాసభలకు జిల్లాలోని సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ నాయకులు పులుగం శ్రీనివాస్, ఎస్‌కె.నజీర్, పి.బాల్‌రెడ్డి, బి.శ్రీనివాస్, యు.మల్లయ్య, కె.విజయ్‌కుమార్, రంగయ్య, మల్లేశం, వీర్రాజు, యాదగిరి, ఘాషిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనంపల్లికి స్వాగతం పలికిన నాయకులు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

మల్కాజ్‌గిరి మాజీ శాసనసభ్యులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు బుధవారం సిద్దిపేటకు వచ్చిన నేపథ్యంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా సిద్దిపేటకు వచ్చిన ఆయనకు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్‌గౌడ్,గూడూరి శ్రీనివాస్,తిరుపతిరెడ్డి,నాగరాజు,మధు,రాషద్,అనిల్,వంశీ,సాయితో పాటు తదితరులు పాల్గొన్నారు.



.మైనంపల్లికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

## ఆర్టిజన్ నరేష్‌ను హత్య చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలి

**-టీఎస్ యూఈఈయూ సీఐటీయూ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి**

**కొల్చారం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**

కొల్చారం సెక్షన్‌లోని పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ నరేష్‌ను హత్య చేసిన దుండగులను గుర్తించి శిక్షించాలని, వారి కుటుంబానికి విద్యుత్ సంస్థ నుండి 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని టీఎస్ యూఈఈయూ సీఐటీయూ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం కొల్చారం సెక్షన్‌లోని హత్యకు గురైన పోతిరెడ్డిపల్లి సబ్ స్టేషన్‌ను టీఎస్ యూఈఈయూ సీఐటీయూ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ నరేష్ హత్యకు గురి కావడం చాలా బాధాకరమని, నరేష్‌ను హత్య చేసిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించేలా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని సబ్ స్టేషన్‌లలో కెమెరాలు ఏర్పాటు చేయాలని, శిథిలావస్థకు చేరిన అన్ని సబ్ స్టేషన్లకు నూతన భవన నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మెదక్ విద్యుత్ ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఏఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, టీఎస్ యూఈఈయూ సీఐటీయూ నాయకులు స్వామి, నర్సింలు, యాదగిరి, ఫాసి, భాను, సురేష్, రాములు, మల్లేష్, గౌరీశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న టీఎస్ యూఈఈయూ సీఐటీయూ నాయకులు

## హల్దీ వాగులోకి వెంటనే నీటిని విడుదల చేయాలి

**-మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**



హల్దీవాగు వద్ద నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

**వర్గల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

కొండపోచమ్మ సాగర్ సంగారెడ్డి కెనాల్ నుండి హల్దీ వాగులోకి సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు బిఆర్ఎస్ నేతలు, నాయకులు, కార్యకర్తలు వర్గల్ మండలం అవుసులోనిపల్లి కెనాల్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా సాగునీరు అందించిన ఘనత కెసిఆర్‌దే అని, కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మేలు జరగడంలేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గత ప్రభుత్వంపై విమర్శలు మానివేసి రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాలని, సాగునీరు లేక రైతులు పండించిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని, వెంటనే నీటిని వదిలి రైతులను ఆదుకోవాలని అన్నారు. 72 కిలోమీటర్ల వరకు ప్రయాణించే హల్దీవాగుకు రెండు వైపులా లక్ష ఎకరాల పంట సాగు జరుగుతుందని అన్నారు. గతంలో రైతులు కోరిన వెంటనే మాజీ సిఎం కెసిఆర్ నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుతం అధికారులను నీటిని విడుదల చేయాలని కోరితే తమకు అనుమతి రాలేదని వచ్చిన వెంటనే విడుదల చేస్తామని తెలుపుతున్న పేర్కొన్నారు. కాంగ్రెస్ మంత్రులు, ప్రభుత్వం అసత్యపు మాటలతో కాలయాపన చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే వాగులోకి నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రహదారులను దిగ్బందించి నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండె మధు, కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు నాగరాజు, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు ఎల్కంటి సంతోష వెంకటేష్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, వేలూరు మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, ఎంపిటిసి బాల్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, సతీష్‌చారి, ఎంపిటిసి సంతోష్‌రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సీ స్పాట్ సెంటర్ కోసం తపస్ వినతి పత్రం

**మెదక్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**

మెదక్ జిల్లా కేంద్రంలో పదవ తరగతి మూల్యాంకన కేంద్రం (ఎస్ఎస్‌సీ స్పాట్ సెంటర్) ఏర్పాటు చేయాలని తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్ల లక్ష్మణ్‌ల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎస్ఎస్‌సీ స్పాట్ సెంటర్ బీహెచ్ఈఎల్ పరిధిలోని జ్యోతి విద్యాలయంలో జరిగేదని, ఇప్పటికే మెదక్ జిల్లాలోని ఉపాధ్యాయులు బీహెచ్ఈఎల్ లోని జ్యోతి విద్యాలయానికి వెళ్లి మూల్యాంకన విధులు నిర్వహించడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మెదక్‌లో స్పాట్ సెంటర్ కోసం తపస్ అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తుందని, పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జిల్లాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, అందులో భగంగా ఎస్ఎస్‌సీ స్పాట్ సెంటర్ కూడా ఉపాధ్యాయుల సౌలభ్యం కోసం మెదక్ జిల్లాలో ఏర్పాటు చేయాలని తపస్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేస్తున్న తపస్ నాయకులు

ఈ కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, దేవేందర్‌రెడ్డి, మాకం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సిఐ శ్రీను



ఆకునూరు గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**చేర్యాల,ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని చేర్యాల సిఐ లక్కేపురం శ్రీను, ఎస్సై ఓడాటి దామోదర్‌లు తెలిపారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో మంగళవారం రాత్రి పోలీసుల కళాబృందం ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మద్యం తాగటం వల్ల కలిగే నష్టాలు, కుటుంబ కలహాల గురించి, పేకాట వలన కుటుంబాల్లో జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. వృద్ధులైన తల్లితండ్రులను మంచిగ చూసుకోవాలన్నారు. చిన్న చిన్న ఆస్తి తగాదాలకు పోయి ప్రాణాలు తీసు కోవద్దని క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మార్చేస్తుందన్నారు. ఏదైన సమస్య ఉంటే గ్రామ పెద్దలతో చర్చించి పరిష్కరించుకోవాలన్నారు. ద్విచక్ర వాహనాదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. జిల్లాల్లో చిన్న పిల్లలను ఎత్తుకుపోయే బీహార్ ఇతర రాష్ట్రాకు చెందిన గ్యాంగుల వచ్చాయని సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మొదని తెలిపారు. వాట్సప్ గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైన ఫోన్ చేస్తే, కామన్ మెస్సేజ్ చేసిన ఓపెన్ చేయెద్దని తెలిపారు. గ్రామాల్లో ఎవరైన గుర్తుతెలియని వ్యక్తులు కనబడితే వెంటనే స్థానిక పోలీస్‌స్టే షన్‌కు ఫిర్యాధు చేయాలన్నారు. ఎక్కడైన చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే డయల్ 100కి ఫోన్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై పాటల, సిడిల ద్వారా కళాబృందం సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల పాటల, నాటకం రూ పంలో ప్రజలకు తెలియజేశారు.

## దాడి కేసు పై ఎస్సై విచారణ



సంఘటన జరిగిన స్థలంలో విచారణ చేస్తున్న ఎస్సై శ్రీనివాస్

**కొండపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

అక్రమ మట్టి దందాపై వార్త రాసినందుకు విలేకరి ముస్త్యాల యాదగిరి పై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టిన వ్యక్తుల పై ఫిర్యాదు చేయడంతో బుధవారం కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళి విచారణ చేపట్టి పంచనామా నిర్వహించారు. బాధితుడు యాదగిరిని సంఘటకు సంబంధించిన వివరాలను ఆడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి

**నిజాంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**

నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం ప్రైవేటు టూరిస్ట్ బస్సును లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా 10 మంది గాయపడ్డారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పాలమాకుల గ్రామానికి చెందిన వారు ఒక ప్రైవేటు టూరిస్ట్ బస్సులో పెళ్లి నిమిత్త మెదక్ వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో బస్సులో 20 మంది మాత్రమే ఉన్నారు. రామాయంపేట, సిద్దిపేట మధ్య రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతుండగా కల్వర్టు వద్ద ఇరుకుగా ఉన్న రహదారిపై వేగంగా వచ్చిన లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో పాలమాకుల గ్రామానికి చెందిన చేర్యాల లింగయ్య, ఆయన భార్య విజయలక్ష్మి, వారి కూతురు లలిత, జయలక్ష్మి, 8 ఏళ్ల మాన్య, బస్సు లారీ డ్రైవర్లు, మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో బస్సు పంట పొలంలోకి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే ఉన్న గ్రామస్తులు పోలీసులు క్షతగాత్రులను బయటకు తీసి చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ చేర్యాల లింగయ్య (76) సిద్దిపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల పాలైన విజయలక్ష్మి, లలితను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. రామాయంపేట సీఐ వెంకటేష్, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలి

**-వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి**

**-16 సమ్మెను జయప్రదం చేయండి**



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ

**కొల్చారం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**

ఆటో వర్కర్స్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు. బుధవారం కొల్చారం మండలం ఏడుపాయల కొత్త రోడ్డు దగ్గర ఆటో వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించి దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరిగే సమ్మె గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటో వర్కర్స్ కోసం ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాన్స్‌పోర్ట్ రంగానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలను తెచ్చి అమలు చేస్తూ ఆటో రంగం వర్కర్స్‌కు నష్టం, అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ రంగాల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న మండల కేంద్రాల్లో జరిగే దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు అంజయ్య, రాగిరి, సుధాకర్, నాగరాజు, సమ్మయ్య, మధు, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవంలో టీపీసీసీ కార్యదర్శి రాజిరెడ్డి



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో 46వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం ప్రధాన దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే పల్లకి సేవ, బోనాల కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు లక్ష్మీకాంత శర్మ, ఫణిరాజ శర్మ, రఘువీర శర్మల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో టీపీసీసీ కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు నరేందర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరికలు తీర్చే దేవుడిగా పేరొందిన మల్లన్న గుట్టలో పరిసర ప్రాంత ప్రజలు భారీగా పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

### పంట పొలాలను పరిశీలించిన గజ్వేల్ ఏడిఏ బాబునాయక్



వరి పంటను పరిశీలిస్తున్న ఏడిఏ బాబునాయక్

**రాయపోల్,ఫిబ్రవరి14 ప్రభాతవార్త**

రాయపోల్ మండల పరిధిలోని రాయపోల్,తిమ్మక్కపల్లి, కొత్తపల్లి గ్రామాలలోని పంట పొలాలను గజ్వేల్ ఏడిఏ బాబునాయక్ స్థానిక ఏఈఓలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ యాసంగి వరిపంట ఎక్కువగా మొగి పురుగు,సల్ఫైడ్ ధాతువు వలన నష్టమైనట్లు గుర్తించినట్లువారు తెలిపారు.సల్ఫైడ్ ధాతు వలన వరి పంటలో వరి వేర్లు కుల్లి పిలకలు మాడినట్లు, ఎండినట్లు కనిపిస్తాయని తెలిపారు.దీని నివారణకు వరి పొలంలోని నీటిని పూర్తిగా తీసివేసి పొలాన్ని ఆరబెట్టి తడి పొడి పద్దతిలో నీటి తడులు వేసుకోని మల్టికే మందును పిచికారి చేసుకోవాలని అన్నారు.అదే విధంగావరిలో మొగి పురుగు ఉధృతి ఉంటే 4జి కార్బోఫ్ హైడ్రోక్లోరైడ్ గుళికలు ఎకరాలకు 6 కిలోల చొప్పున చల్లుకోవాలి లేదా కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ పొడి మందును 0.5మి.లీ మందును లీటరు నీటికి కలిపి ఎకరాలకు మొత్తం 200 లీటర్ల ద్రావణాన్ని అనగా సూమారుగా 8 నుండి 10 పంపులు పిచికారి చేసుకోవాలని అన్నారు. 15 రోజుల తరువాత పలుచగా ఎకరాకు 20 కిలోల యూరియ వేసుకోవాలని అన్నారు. రైతులకు ఎమైనా సందేహలు ఉంటే స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు

### నవోదయ విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు



నవోదయలో సరస్వతి అమ్మవారికి పూజలు చేస్తున్న దృశ్యం

**వర్గల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

వర్గల్ మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యాలయంలో ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి ప్రిన్సిపాల్ డి.రాజేందర్ పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజేందర్ మాట్లాడుతూ సరస్వతీదేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థికి ఉండాలని వేడుకున్నారు. అనంతరం సిబిఎస్ఈ పదవ తరగతి, 12వ తరగతి బోర్డ్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లతో పాటు విద్యార్థులకు పెన్నులు అందజేశారు. ఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి విద్యాలయ పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా నాభిశిల ప్రతిష్ట మహోత్సవం



కార్యక్రమంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**

జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మాందాపూర్ గ్రామంలో బుధవారం నాభిశిల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గ్రామ దేవతలకు నాభిశిల ప్రతిష్ట చేయడం శుభసూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, స్థానిక ఎంపిటిసి, ఎంపిటిసిల జిల్లా ఫోరం అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, గ్రామ తాజామాజీ సర్పంచ్ లింగాల బిక్షపతి, బిఆర్ఎస్ నాయకులు శ్రీపతి రవి, సుధాకర్, ఆంజనేయులు, బుద్ద నాగరాజు, బిక్షపతి, ముదిరాజ్ సంఘం పెద్దలు నర్ర నర్సింలు, లింగాల నర్సింలు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శిగా సలేంద్రి చందర్



సేవ దళ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమక పత్రం అందుకుంటున్న సలేంద్రి చందర్

**కొండపాక, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవదళ్ రాష్ట్ర కార్యదర్శిగా సలేంద్రి ప్రతాప్ చందర్‌ను నియమిస్తు బుదవారం రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నియమక పత్రాన్ని బుధవారం అందించారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు.



ఎంపిడిఓ మల్సూర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## సిర్గాపూర్ ఎంపిడిఓగా మల్సూర్

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మల్సూర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో బుధవారం మల్సూర్ మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన మల్సూర్‌ను మండల పరిషత్ సిబ్బంది, ఎంపిపి అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ బదిలీ

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ డి.సుభాష్‌రావు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన మున్సిపల్ కమిషనర్‌గా సదాశివపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి జహీరాబాద్ మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

**జహీరాబాద్ ఎంపిడివోగా మహేందర్‌రెడ్డి...**

జహీరాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా మహేందర్‌రెడ్డిని నియమించారు. ఇంత వరకు ఎంపిడిఓగా సేవలు అందించిన పి సుమతిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. మహేందర్‌రెడ్డి నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎంపిడిగా పనిచేసి జహీరాబాద్‌కు బదిలీ వచ్చారు.

## కంది ఎంపిడిఓగా శ్రీనివాస్

**కంది, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి.శ్రీనివాస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంత వరకు ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన విశ్వప్రసాద్‌ను వికారాబాద్ జిల్లా తండూర్ మండలానికి బదిలీ చేశారు.

## ఘనంగా వసంత పంచమి పర్వదినం



మాట్లాడుతున్న మాజీ డిసిసిబి అధ్యక్షులు జైపాల్‌రెడ్డి

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** వసంతి పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రం చిన్నారుల కేరింతలు, భక్తుల అమ్మవారి నామస్మరణతో అలరారింది. మంజీరానది తీరాన కొలువున్న అక్షర స్వరూపిణి సరస్వతి మాతకు దర్శించుకునేందుకు సంగారెడ్డి జిల్లాతో పాటు పరిసరంగా ఉన్న కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. సకల మత స్థాపిత సద్గురువు కాశీనాథ్ బాబ ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. ఆయా ప్రాంతాల నుంచి పల్లకి సేవ, భోనాల ఊరేగింపుతో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ ఎంపి ఎం.బాగారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ తరపున డిసిసిబి మాజీ చైర్మన్, బిజెపి నాయకులు ఎం.జైపాల్‌రెడ్డి నేతృత్వంలో పూజా సామాగ్రి, చిన్నారులకు పలకలు, బలపాలు అందించగా ఆలయంలో 1000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

## సరస్వతి మాత చిత్రాన్ని వేసిన మూగ విద్యార్థి



బడిలో సరస్వతి మాత చిత్రాన్ని చిత్రీకరించిన మూగ విద్యార్థి

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని తడ్కల్ గ్రామానికి చెందిన మూగ కళాకారుడు గూడూరు ఆగమప్ప పాఠశాలలో వసంతి పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని తన కుంచెతో అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్రాన్ని చిత్రీకరించారు. గ్రామస్థులు పాఠశాలకు చేరుకుని విద్యార్థి చిత్రీకరించిన సరస్వతి మాత చిత్రాన్ని తలకించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని అభినందించారు.

## విజ్ఞాన జ్యోతిలో వసంత పంచమి వేడుకలు



విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న ఉపాధ్యాయులు

**ఝరాసంగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్‌లో బుధవారం వసంత పంచమి పర్వదినంను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపకున్నారు. పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అక్షర స్వరూపిణి సరస్వతి మాత చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన జ్యోతి మోడల్ స్కూల్ కరస్పాండెంట్ బి నాగన్న, ఉపాధ్యాయులు శైలజ, మౌనిక, నాగజ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాల్మీకి మందిర నిర్మాణానికి భూమి పూజ

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని ఉజ్జంపాడ్ గ్రామంలో వాల్మీకి మందిర నిర్మాణానికి బుధవారం భూమి పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆలయ నిర్మాణానికి ముదిరాజ్ సంఘం నాయకుల వినతిమేరకు భారత జాగృతి సంగారెడ్డి జిల్లా యువజన అధ్యక్షులు అరుణ్ రాజ్ శేరికర్ ముందుకురావడంతో వసంత పంచమి పర్వదినమైన బుధవారం ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గ్రామంలో వాల్మీకి ఆలయ నిర్మాణానికి శ్రీకారం కావడంతో ముదిరాజ్ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శిభపతి శేరికార్, వార్డు సభ్యులు పరేగా బాయి, మొగులప్ప, సంజు, మాదప్ప శేరికార్, హన్మారెడ్డి రోకండ్ల, హన్మంతు, ముదిరాజ్ సంఘం బాధ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



వాల్మీకి మందిర నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

# అల్మాయిపేట హత్య కేసులో ఆరుగురి అరెస్ట్

**జోగిపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మూడు రోజుల క్రితం జరిగిన హత్య కేసులో నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో రిమాండ్ చేస్తున్నట్లు జోగిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం జోగిపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల పరిధిలోని అల్మాయిపేట హత్యకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. హత్య చేయబడిన అల్మాయిపేటకు చెందిన ఎం.డి.మునీరుద్దీన్(55), క్రముద్దీన్ బావ, బావమరదులు. వీరిరువురికి అల్మాయిపేట శివారులోని అత్త పేరిట ఉన్న ఎకరా ముప్పై గుంటల భూమి విషయంలో ఎనిమిదేళ్లుగా వివాదం కొనసాగుతుంది. కాగా ఈ నెల 12న వివాదం నడుస్తున్న భూమి వద్దకు క్రముద్దీన్ కొడుకులు, కూతళ్లతో కలిసి వచ్చాడు. అప్పటికే ఆ భూమిలో పనిచేస్తూ మునీరోద్దీన్ కనిపించటంతో అతనితో క్రముద్దీన్ కుటుంబీకులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో వ్యూహం ప్రకారం అక్కడకు వచ్చిన క్రముద్దీన్ తన వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్‌తో మునీరోద్దీన్ తలపై కొట్టడంతో కిందపడ్డారు. దీంతో వెంటనే క్రముద్దీన్ కొడుకు గఫార్ పారతో మొహంపై కొట్టగా, మరో కొడుకు ఖదీర్ బండరాయితో మునీరోద్దీన్ తలపై వేశాడు. మిగతా కూతళ్లు మునీరోద్దీన్‌ను కదల కుండా కాళ్లు, చేతులుపట్టుకున్నారు. కాగా వీరంతా హత్యచేసిన అనంతరం ఓమ్ని వాహనంలో తిరుగుతూ రోడ్లవెంట ఉన్న చిన్నపాటి బండ్లపై తింటూ తప్పించుకు తిరుగుతున్నారు. వీరిని బుధవారం సంగుపేట చౌరస్తా సమీపంలో అదుపులోకి తీసుకుని విచారించగా హత్య నేరాన్ని అంగీకరించారని సిఐ తెలిపారు. ఈమేరకు హత్యకు పాల్పడిన క్రముద్దీన్, ఎం.డి.గఫార్, కరీమాబేగం, మహబూబా బేగం, ఎం.డి.ఖదీర్, అర్షియాలను అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సిఐ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. సమావేశంలో ఎస్ఐ అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.



హత్య వివరాలను వెల్లడిస్తున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్



స్వామివారికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న అర్చకులు

## కనుల పండువగా శ్రీవెంకటేశ్వరస్వామి ఏకాదశ బ్రహ్మోత్సవాలు

**రామాయంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఏకాదశ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్బంగా బుధవారం రోజున హోమం, బలిహరనం, స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి సంవత్సరం జరిగే బ్రహ్మోత్సవాలకు ఆలయ కమిటీ నిర్వాకులు అన్ని ఏర్పాట్లు చేశారు. దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన అన్నదానంలో భక్తులు, ప్రజలు, ఆలయ కమిటీ దాతలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సాయంత్రం 6 గంటలకు స్వామి వారి సేవా ఊరేగింపు నిర్వహించారు. అలాగే ఈనెల 15వ తేదీ గురువారం రోజున ఉదయం 9 గంటలకు నిత్య హోమము, మహాపూర్ణాహుతి, శతఘట అభిషేకం, చక్రస్నానం, అభిషేకం, అలంకరణ, ఆరగింపు ఉంటుందని నిర్మాహకులు తెలిపారు. సాయంత్రం 6 గంటలకు ద్వాదశ ఆరాధన, పండిత సత్కారం, యాజమాన్య ఆశీర్వాద కార్యక్రమం జరుగుతుందని, ప్రతి ఆలయ దాతలు, భక్తులు సమయానుకూలంగా విచ్చేసి కార్యక్రమంలో పాల్గొని బ్రహ్మోత్సవాలు వైభవంగా విజయవంతము చేయగలరని వారు కోరారు.

## చల్లగిరి దేవస్థానంలో చంద్రశేఖర్‌రెడ్డి పూజలు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండలంలోని చల్లగిరిలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న చంద్రశేఖర్‌రెడ్డిని ఆలయ మర్యాదలతో ఘనంగా అర్చకులు స్వాగతం పలికారు. ఆలయం అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా చంద్రశేఖర్‌రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదవ్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, సంగమేష్, రాంరెడ్డి పాటిల్, జాని తదితరులు పాల్గొన్నారు.

## తెల్ల రేషన్‌కార్డు ఉన్నవారికి ఉచిత విద్యుత్

**రామాయంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దశల వారిగా నెరవేరుస్తారని రామాయంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎనిశెట్టి అశోక్‌గుప్తా తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన 200 ఉచిత విద్యుత్‌ను రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటితో పాటు అద్దెకు ఉంటున్న తెల్లరేషన్ కార్డు దారులకు కూడా వర్తిస్తుందన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు విషయంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజాశ్రేయస్సుకోసం పాటుపడుతుందనదనీ అశోక్‌గుప్తా వెల్లడించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నాయకత్వంలో నియోజకవర్గంలో గతంలో జరగని అభివృద్ధిని ప్రస్తుతం ఆయన చేసి చూపెడతారని ధీమా వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** జాతీయ రహదారి భద్రత నియమాలను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఎస్ఐ శంకర్, శంకరంపేట ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్‌రెడ్డి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ ఇంజనీర్ రెహమాన్‌లు అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా బుధవారం మండల పరిధిలోని కోలపల్లి పాత టోల్ ప్లాజా వద్ద క్యాబ్ హైవేస్ ఆధ్వర్యంలో వాహనదారులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వాహనదారులు ప్రయాణించే సమయంలో సమయంలో జాగ్రత్తలు పాటించాలని, రాంగ్ రూట్‌లో వెల్లవద్దని, మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎస్ మేనేజర్ మోయినోద్దీన్, పీఆర్డీవో శివ తదితరులు ఉన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందజేత

**కొల్చారం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిన్నఘనపూర్ గ్రామానికి చెందిన సాతెల్లి శేఖర్, పెంటమ్మ దంపతుల కుమార్తె వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిరెడ్డి రఘువీరారెడ్డి సహకారంతో బుధవారం పుస్తెలు, మెట్టెలు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాతూరి దయాకర్‌గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవి, బూత్ అధ్యక్షులు మంద మహేష్, నాయకులు కడాల మల్లేష్, బైకారి మల్లేష్, సాతెల్లి మహేష్, దెబ్బనూరి మల్లేశం పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట ఎంపీడీవోగా దామోదర్



చిన్నశంకరంపేట ఎంపీడీవోగా బాధ్యలు చేపట్టిన దామోదర్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట నూతన ఎంపీడీవోగా దామోదర్ బుధవారం బాధ్యతలను చేపట్టారు. రెండు రోజుల ముందువరకు ఎంపీడీవోగా పనిచేసిన ప్రవిణ్ నిజామాబాద్‌కు బదలిపై వెళ్లగా, మంగళవారం నిజాంపేట ఎంపీడీవో జగదీశ్వర్ చారి మండల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టి ఒకరోజు మాత్రమే విధులు నిర్వహించాడు. జిల్లా పాలనాధికారి ఆదేశాల ప్రకారం వెల్దుర్తి మండలానికి మళ్లి బదలిపై వెళ్లిపోయాడు.

## శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

**గజ్వేల్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ హరినాపవన్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాని శ్రీమాధవానంద సరస్వతీస్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిపి రమేష్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, వేదపండితులు చాడ నందబాలశర్మ, కవి, రచయిత, ఉపాధ్యాయులు కొరిడె పవన్‌కుమార్, ప్రబంధకారిణి సభ్యులు డాక్టర్ నరేష్‌బాబు, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు, హైందవ బృందం సభ్యులు పాల్గొన్నారు.



కేతికి ఆలయంలో డిఆర్‌డిఓ దంపతులను సన్మానిస్తున్న అర్చకులు

## కేతకి ఆలయాన్ని దర్శించుకున్న డిఆర్‌డిఓ

**ఝరాసంగం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని బుధవారం డిఆర్‌డిఓ ఎం.జ్యోతి దంపతులు దర్శించుకున్నారు. వీరికి అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజలు నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ సిఈఓగా విధులు నిర్వహించిన జ్యోతిని సంగారెడ్డి జిల్లా డిఆర్‌డిఓగా పదోన్నతి కల్పిస్తూ బదిలీ చేయడంతో బుధవారం జ్యోతి భర్తతో కలిసి ఆలయానికి చేరుకుని సంగమేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వీరికి అర్చకులు సంగమేశ్వరస్వామి చిత్రపటాన్ని బహూకరించి శాలువాతో సత్కరించారు.

**మండల పరిషత్‌ను సందర్శించిన డిఆర్‌డిఓ...**

ఝరాసంగంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం డిఆర్‌డిఓ జ్యోతి సందర్శించిజాతీయఉపాధి హామి పథకం, పేదరిక నిర్మూలన సంస్థల సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందచేశారు. ఉపాధి హామి పథకం నిర్వాహణలో ఫీల్డ్ అసిస్టెంట్‌లదే కాలక పాత్ర ఉంటందన్నారు. జిల్లాను రాష్ట్రంలో మోదటి స్థానంలో ఉండేలా ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి సిబ్బంది మారుతీ , విఠోభా, డిపిఎంలు మల్లేశం, రవీందర్, కొమురయ్య, ఏపిఎంలు బాలక్రిష్ణ, ఏపిలో రాజ్‌కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు బసయ్యస్వామి, అర్చకులు, సిబ్బంది పరమేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారి జన్మదినం అయిన వసంత పంచమి పురస్కరించుకొని పెద్దశంకరంపేటలోని శ్రీసరస్వతి శిశుమందిర్‌లో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య గణపతి పూజ, శ్రీ సరస్వతి అష్టోత్తరం, గాయత్రి యజ్ఞం నిర్వహించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో అర్చన చేయించిన కుంకుమ అమ్మవారి ఫొటోతో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్ప మాట్లాడుతూ శ్రీ సరస్వతి శిశు మందిరంలో ప్రతి సంవత్సరం మాఘ మాసం శుక్లపక్షం ఐదో రోజు వసంత పంచమి పండుగను నిర్వహించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహిస్తామని అమ్మవారి కృపతో చిన్నారులకు మంచి జ్ఞానం లభించాలన్నారు. వసంత పంచమి సందర్భంగా విద్యార్థులు సరస్వతి అమ్మవారు వేషధారణలో చేసిన నృత్యంతో పాటు విద్యార్థులు పాడిన భక్తి గీతాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్, ఎంపీటీసీ వీణ సుభాష్‌గౌడ్, పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్, జంగం రాఘవులు, పల్లెబోయిన పున్నయ్య, కిష్టారెడ్డి, బుడాల సాయిలు, బొండ్ల ప్రకాశం, బండల శ్రావణ్, గంగారెడ్డి, గాండ్ల సంగమేశ్వర్, సీతారామారావు దేశ్‌పాండే, సతీష్‌గౌడ్, ఎర్ర శ్రీహరి, సతీష్, జైహింద్‌రెడ్డి, శ్రీనివాస్ సార్, విద్యార్థినిల తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ



ఎంపీడీవో శ్రీరామ్‌ను సన్మానిస్తున్న ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులు

**అమీన్‌పూర్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:** అమీన్‌పూర్ ఎంపీడీవోగా శ్రీరామ్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మెదక్ జిల్లా హవేళిఘనపూర్ నుండి బదిలీపై అమీన్‌పూర్‌కు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మల్లేశ్వర్ నల్లగొండ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీవో రాజ్‌కుమార్, మండల పరిషత్ అధికారులు, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు శాలువాతో సన్మానించి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ఎంపీడీవో శ్రీరామ్ తెలిపారు.

## సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిదిలా కాంగ్రెస్ నేతల తీరు

**-బిజెపి మండల అధ్యక్షుడు దయాకర్‌గౌడ్**

**కొల్చారం, ఫిబ్రవరి14 ప్రభాతవార్త:** సొమ్ము ఒకరిది.. సోకు ఒకరిదిలా కాంగ్రెస్ పార్టీ నేతల తీరు ఉందని, ఉపాధి హామీ నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే కాంగ్రెస్ పార్టీ నేతలు మేము చేశామని విలేకరుల సమావేశాలు నిర్వహించి ప్రచారం చేసుకోవడం ఏమిటని బీజేపీ మండల అధ్యక్షులు పాతూరి దయాకర్‌గౌడ్ ప్రశ్నించారు. బుధవారం కొల్చారంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె రవి, బూత్ అధ్యక్షులు మంద మహేష్, జిల్లా నాయకులు కడాల మల్లేష్, యువ నాయకులు బైకారి మల్లేష్, సాతెల్లి మహేష్, దెబ్బనూరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ మండల అధ్యక్షులు దయాకర్‌గౌడ్

# 16 నుంచి జాతర ఉత్సవాలు

**-కుస్తీ పోటీల్లో తలపడనున్న మల్లయోధులు**

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** వారం రోజులపాటు లక్షలాది భక్తుల హాజరయ్యే న్యాల్‌కల్ గ్రామ శివారులోని హజరత్ పీర్‌గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాలు ఈ నెల 16వ తేదీన ప్రారంభమై 23వ తేదీ వరకు కొనసాగనున్నట్లు దర్గా కమిటి బాధ్యులు పేర్కొన్నారు. 16న రాత్రి 8 గంటలకు మాలిపటేల్ ఇంటి నుంచి సర్కారి గంధం ఊరేగింపు, 17 కూరగాయల సంత, న్యాల్‌కల్, ఝరాసంగం, రాయికోడ్ మండలాల్లోని గ్రామాల నుంచి గంధం ఊరేగింపు, 18,19వ తేదీలలో పశువుల సంత, జాతరకు చేరుకున్న మేలైన పశువులకు న్యాల్‌కల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు హోతి అడివప్ప, గిరిజాబాయి, హోతి సురేష్‌ల జాపకార్థం కళాకారుడు హోతి బస్వరాజ్ మేలైన పశుపోషకులకు ప్రోత్సాహకాలు అందచేస్తారన్నారు. రాత్రి హద్నూర్ గ్రామం నుంచి గంధం ఊరేగింపు, ఖవాలి కార్యక్రమాలు ఉంటాయన్నారు. 19న న్యాల్‌కల్ నుంచి ఖురేషి గంధం ఊరేగింపు, దర్గ వద్ద ఖవాలి కార్యక్రమాలు ఉంటాయన్నారు. మండలంలోని ఆయా గ్రామాల నుంచి గంధం ఊరేగింపు కార్యక్రమాలు దర్గా వరకు నిర్వహిస్తారన్నారు. 20న ఉదయం 9 గంటల నుంచి అంతర్ రాష్ట్ర కుస్తీ పోటీలు ఉంటాయని, విజేత మల్లయోధులకు 10 తులాల వెండి కడియాన్ని జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ మఠం శివశంకరయ్యస్వామి, తాజా మాజీ ఉప సర్పంచ్ గౌసియాబీ అబ్దుల్‌ఖాదర్, బిఆర్ఎస్ నాయకులు పడ కంటి వెంకట్, పెద్దగొల్ల జగన్నాథ్ తలో 5 తులాల వెండి కడియాలను విజేత మల్లయోధులకు అందచేస్తారన్నారు. కుస్తాపోటీల చివరి విజేతకు సయ్యద్‌షకీల్ 20వేల 51 రూపాయలు అందచేస్తారన్నారు. 21న కూరగాయల సంత, 22న రాత్రి 9 గంటలకు ఖవాలి, భజన కార్యక్రమాలు, మధ్యాహ్నం 3 గంటలకు దర్గాలో గల 105 కిలోల గుండురాయిని లేపిన వారికి నగదు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. 23న జాతర ఉత్సవాల చివరిరోజు భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జాతర ఉత్సవ నిర్వాహక కమిటీ బాధ్యులు పేర్కొన్నారు.

## జహీరాబాద్ డివిజన్‌లో 13 మందికి పోలీసు ఉద్యోగాలు



పోలీసు ఉద్యోగానికి ఎంపికైనవారిని అభినందిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** పోలీసు ఉద్యోగానికి ఎంపికైన బంజారా అభ్యర్థులను టిబేస్ జహీరాబాద్ డివిజన్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ఆయా తండాల నుంచి 13 మంది అభ్యర్థులు పోలీసు ఉద్యోగానికి ఎంపిక కాగా పట్టణంలోని బంజారా భవన్‌లో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరామ్ రాథోడ్, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చవాన్, ప్రధాన కార్యదర్శి హన్మంత్ పవార్, గౌరవ అధ్యక్షులు హీరు రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ బానోత్, మీరా లాల్ చవాన్, చంద్రు రాథోడ్, దేవి సింగ్ రాథోడ్, రాష్ట్ర కార్యదర్శి సుభాష్ రాథోడ్, నానుసింగ్, నాయకులు జైసింగ్ చవాన్, హీరాలాల్‌పవార్, ఖీరురాథోడ్, పాండుపవార్, సిఆర్‌పి వేణురాథోడ్, ఎఐబిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ పవార్, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటి చైర్మన్ ప్రేమ్ సింగ్, మోతి మాతా, ఆలయ ప్రధాన కార్యదర్శి దేవిదాస్ జాదవ్, జిఎస్ఎస్ అధ్యక్షులు రఘు నాథ్, విజయ్ పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ప్రిన్సిపాల్




జెఈఈ మెయిన్స్‌లో అర్హతసాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన జహీరాబాద్ మండలంలోని అల్గోల్ మైనార్టీ గురుకుల విద్యార్థులను బుధవారం కళాశాలలో ఘనంగా సన్మానించారు. కళాశాలలో విద్యానుఅందుకున్న ఎల్.పవన్‌కిరణ్, టి.జస్వంత్‌లు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ జె.రాములు, కెఎస్ జమీల్ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కో-ఆర్డినేటర్ నాగార్జున, ఇబ్రహీం, అజ అంజుమ్, భవానీ, శ్రీనివాస్, నసీర్, సిద్దప్ప, వార్డున్ సమియోద్దీన్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్, సాగర్ , పిడి మాజీద్, స్టాఫ్ నర్స్ ఇమ్రాన్, ఆఫీస్ సబార్డినేట్ మునవ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మనూర్ ఎంపిడిఓగా అలివేలు మంగ

**మనూర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అలివేలు మంగ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ ఎంపిడిఓగా విధులు నిర్వహించిన షాజీలోద్దీన్ మెదక్ జిల్లా రామాయంపేటకు బదిలిపై వెళ్లిపోయారు. బదిలీ అయిన ఎంపిడిఓ షాజీలోద్దన్‌కు ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపిఓ వంశీకృష్ణ, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఎంపిడిఓ అలివేలు మంగను సన్మానిస్తున్న ఎంపిపి జయశ్రీ

## షార్ట్‌సర్క్యూట్‌తో దుకాణాలు దగ్ధం

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి షార్ట్‌సర్క్యూట్‌తో దుకాణాలు దగ్ధం అయ్యాయి. స్థానికంగా కొనసాగుతున్న బేకరీ దుకాణంతో పాటు పక్కనే ఉన్న జిరాక్స్ సెంటర్‌లు కాలిపోయాయి. దుకాణంలో ఉన్న పలు మిషన్లు, సామాగ్రి కాలిబూడిద అయ్యాయ. దుకాణాలు కాలిపోవడంతో సుమారుగా 2 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు దుకాణాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ షబనబి కాలిపోయిన దుకాణాలను బుధవారం పరిశీలించి నష్టం అంచనా వేశారు. విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తహసీల్దార షబనబి పేర్కొన్నారు.



షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన బేకరి, జిరాక్స్ కేంద్రం